

# వంటగది వీరుడు

[కింగ్ ఆర్థర్ అనేరాజు నిజంగా ఉన్నాడో లేడో ఎవరికి తెలియదు. కాని ఈ రాజు 'రౌండ్ టేబల్ నైట్'ల సాహస కృత్యాలు 'షివల్రీ' సాహిత్యంలో లోకప్రసిద్ధి పొందాయి. ఈ క్రింది కథ కింగ్ ఆర్థర్ 'నైట్'లకు సంబంధించిన వాటిలో ఒకటి. 'నైట్' (Knight) అంటే కొన్ని నియమాలకు - ఆపదలో ఉన్న అమ్మాయిని రక్షించడం వీటిలో ముఖ్యమయిన దేమో!- బద్ధుడయిన 'వీరుడు' అనవచ్చు.

కింగ్ ఆర్థర్ ఇంకా 'బతికే' ఉన్నాడని కథలు చెప్పుకుంటారు. వేల్స్ (Wales) లో ఎక్కడో ఒక గుహలో నిద్రపోతున్నాడుట. భవిష్యత్తులో ఎప్పుడో నిద్రమేల్కొని వచ్చి బ్రిటిష్ ప్రజలను ఆపదలోనుంచి రక్షిస్తాడుట...]

కింగ్ ఆర్థర్ రాజధానిపేరు కామెలాట్. ఆయన సభామందిరంలో ఒక పెద్ద, గుండ్రని బల్ల ఉండేది. పెద్ద పెద్ద వీరులంతా (నైట్స్ ఆఫ్ ది రౌండ్ టేబల్) ప్రతి పెంటకోస్ట్ పండగనాడూ ఆర్థర్‌తో కలిసి ఈ బల్లచుట్టూ కూర్చుని విందు చేసేవారు. అయితే ఎవరయినా ఆపదలో ఉన్నవారు వచ్చి సహాయం కోరేవరకూ, ఒక నైట్ సహాయం చెయ్యటానికి వప్పుకునేవరకూ, భోజనానికి కూర్చునేవారు కాదు. ఆ పెంటకోస్ట్ రోజున కూడా విందు ప్రారంభం కాకపోవటానికి ఇదే కారణం. అందరూ శరణార్థులకోసం ఎదురు చూస్తున్నారు.

ఇలా వుండగా, సర్ గవెయిన్, "ఆర్థర్ ప్రభువుగారూ ఇక విందుకి కూర్చోవచ్చు!" అన్నాడు. (సర్ గవెయిన్ ఒక పెద్ద నైట్) "ఎవరో ఒక అబ్బాయి ఇద్దరు చేయూతతో ఇటు వస్తున్నాడు. ఏదో విశేషం జరగకపోదు!"

"ఎవరయి ఉంటాడంటారు?" అని అడిగాడు ఆర్థర్ గ్వినివియర్ రాణి పక్కన కూర్చుంటూ.

"ఏమోకాని, చాలా మంచివాడులాగ కనిపిస్తున్నాడు" అన్నాడు గవెయిన్.

ఇంతలో ఆ అబ్బాయి వీరందరూ కూర్చున్న చోటికి రానేవచ్చాడు. ఆర్థర్‌ని చూడటంతోటే ఇలా అరిచాడు:

"కింగ్ ఆర్థర్, నిన్ను భగవంతుడు రక్షించుగాక! నాకు మూడు కోరికలున్నాయి. ఒకటి ఇప్పుడే అడుగుతాను. తక్కినవి రెండూ ఒక సంవత్సరం తర్వాత అడుగుతాను. దయచేసి వీటిని తీర్చు!"

"నీ ఇష్టం వచ్చినది కోరుకో!" అన్నాడు ఆర్థర్ అతనికి ఈ యువకుడి మీద మంచి అభిప్రాయమే కలిగింది.

"మీ కొలువులోనే సంవత్సరంపాటు ఉండాలని ఉంది. నా భోజనం భారమంతా మీదే."

"అంత కన్నా మంచికోరిక కోరుకోలేవా?" అన్నాడు కింగ్ ఆర్థర్.

"అంతేలెండి" అని ఆ అబ్బాయి సమాధానం ఇచ్చాడు.

"నీ యిష్టం. నా దగ్గిరకి వచ్చినవాళ్ళకి భోజనం లోటుండదు. కాని నీ పేరేమిటి?"

"తర్వాత చెబుతాను, మీకు అభ్యంతరం లేకపోతే!"

"సరే," అని అంగీకరించాడు ఆర్థర్. "అయినా నువ్వెవరో తెల్సుకోవాలని ఉంది. చూడటానికేమో బాగానే ఉన్నావు!" ఆ తర్వాత అతన్ని సర్ కే (Kay) కి అప్పగించాడు; బాగా ఆదరించమని చెప్పాడు.

"వీడెవడో పట్టి నిష్ప్రయోజకుడిలాగ ఉన్నాడు. పోనీ ఒక నైట్ కొడుకయినా అయితే గుర్రమో, కవచమో కావాలని అడిగేవాడు కదా! ఎవడో రైతు అయివుంటాడు. సరే, ఎవడయితేనేం మేపుతాను—పందిలాగ తయారుచేస్తాను. పేరు లేదంటున్నారుగా! బోమెయిన్స్—(పెద్ద చేతులు అని తర్జుమా చెయ్యవచ్చు) అని పిలుస్తాను" అన్నాడు సర్ కే. "వీడిని వంటగదిలో పడేస్తాను."

ఒక ఏడాదిపాటు బోమెయిన్స్ వంటింట్లో పనిచేశాడు. సర్ కే అతన్ని ఎప్పుడూ వేళాకోళం చేసేవాడు, తిట్టేవాడు, హింసపెట్టేవాడు. బోమెయిన్స్ మాత్రం అన్నీ ఓర్చుకుని చెప్పిన పనులన్నీ చేసే

వాడు. దీనితో సర్ కే ఇంకా రెచ్చిపోయేవాడు...

సంవత్సరం పూర్తి అయింది. రౌండ్ టేబిల్ సమావేశానికి అందరూ సిద్ధం అయ్యారు. కింగ్ ఆర్థర్ మాత్రం విందు ప్రారంభానికి కావలసిన సంఘటన ఒకటి ఎప్పుడు జరుగుతుందా అని ఎదురు చూస్తున్నాడు. త్వరలో అంతపనీ జరిగింది. ఒక అమ్మాయి వారి సభామందిరం ప్రవేశించి రాజుగారి ముందు మోకరిల్లింది.

“మా అక్కయ్య ‘లేడీ లియోనెస్’ని ‘రెడ్ నైట్’ (ఎర్ర వీరుడు!) అనే దుష్టుడు బందీగా ఉంచేశాడు. రక్షించండి!” అని కోరింది

బోమెయిన్స్ చప్పున ముందుకి వచ్చి, “ప్రభువుగారూ పన్నెండు నెలలూ మీ వంటగదిలో ఉన్నానా? మీరింకా రెండు కోరికలు చెల్లించాలి మొదటిది: ఈ అమ్మాయి కష్టాలు తొలగించే అవకాశం నాకు ఇవ్వాలి రెండు: సర్ లాన్సెలాట్ (ఒక పెద్ద నైట్) నాతోనే కొంత దూరం వచ్చి, నేను పనికొస్తానని నిర్ధారణ చేసుకొన్న తర్వాత ఆయనే స్వహస్తాలతో నన్నొక ‘నైట్’ చెయ్యాలి” (సర్ బిరుదం తగిలించాలన్నమాట), అన్నాడు.

“అలాగే నువ్వు కోరినట్లే...” అని కింగ్ ఆర్థర్ మొదలుపెట్టాడు కాని ఆ అమ్మాయి-ఆమె పేరు ‘లేడీ లినెట్’- కోపంగా అతని మాటకి అడ్డు వచ్చింది.

“ఏమిటిది కింగ్ ఆర్థర్! వంటవాడిని_నా వెంట పంపిస్తావా ఇంత మంది పెద్దపెద్ద నైట్‌లు ఉండగా?” అని అడిగింది.

కోపం పట్టలేక తన తెల్లగుర్రం ఎక్కి అక్కడినుంచి చకచక వెళ్ళిపోయింది. బోమెయిన్స్ ఒక పెద్ద కత్తి తీసుకుని, బయట కాచుకుని ఉన్న పెద్దగుర్రం ఒకటి ఎక్కి ఆమె వెంట వెళ్లాడు. లాన్సెలాట్ అతన్ని అనుసరించాడు (ఒకమరుగుజ్జుకూడా వారందరినీ అనుసరించాడు)

సర్ కేకి కోపం వచ్చింది. “మా వంటవాడిని తన్ని వెనక్కి తీసుకొస్తాను!” అన్నాడు.

“ఎందుకు మీకింత శ్రమ ఇక్కడే ఆగిపోండి!” అన్నాడు సర్ గవెయిన్. సర్ కే వినిపించుకోకుండా బోమెయిన్స్‌ని చేరుకున్నాడు. లేడీ లినెట్ కూడా కొంచెం ముందుగా వెడుతోంది.

“బోమెయిన్స్! పెద్దలంటే గౌరవం చూపించక్కర్లేదా? నే నెవరినో తెలుసా?” అని అరిచాడు.

“ఎందుకు తెలీదు సర్ కే! మీకు మర్యాదంటేనే ఏమిటో తెలీదు. జాగ్రత్తగా ఉండండి!” అని సమాధానం ఇచ్చాడు బోమెయిన్స్.

సర్ కేకి కోపంతో వళ్లు తెలియలేదు. ఈటె ఎక్కుపెట్టి బోమెయిన్స్ మీద పడ్డాడు. బోమెయిన్స్ అతన్ని దగ్గరగా రానిచ్చి, అమాంతం పక్కకు తప్పుకుని తనకత్తితో ఒక్కదెబ్బ వేశాడు. సర్ కే కిందపడిపోయాడు.

## పాపాయి పాట

ఉన్నారమ్మ నాకు
మామయ్యలు ఇద్దరు
ఆ యింటిపైన ఒకరు
ఈ యింటిలోన ఒకరు.

ఇంటిపైని మామయ్య
పాలమీగడలాగున్నాడు
ఇంటిలోని మామయ్య
పచ్చి పిడకలా గున్నాడు.

చుక్కలతో చెలిమీ
ఇంటిపైని మామయ్యకు;—
కుక్కలతో చెలిమి
ఇంటిలోని మామయ్యకు.

ఇంటిపైని మామయ్య
కురిపించుతాడు వెన్నెలా
ఇంటిలోని మామయ్య
తిని, తిరుగుతాడు దుక్కలా.

ఆ యింటిపైని మామయ్య
పేరు చందమామ
ఈ యింటిలోని మామయ్య
పేరు నా మేనమామ.

ఎం. వి. రంగయ్య

బోమెయిన్స్ అతని డాలు, ఈటె తీసుకుని అతన్ని అక్కడే వదిలి వెళ్ళిపోయాడు. వెనకనే వస్తున్న లాంసెలాట్ మాత్రం దయతలచి సర్ కేని అతని గుర్రం మీద పడేసి ఇంటికి తోలాడు.

బోమెయిన్స్ వేగంగా లేడీ లిన్నెట్ సమీపం చేరుకున్నాడు.

"ఛీ, ఛీ!" అని అరిచింది ఆవిడ. "ఒకటే వంటగది కంపు! ఆ నైట్‌ని దొంగదెబ్బ తీసి పడగొట్టావు, మళ్ళీ వంటింటికే పో!"

"అమ్మాయిగారూ! మీ ఇష్టం వచ్చినట్లు అనండి కాని నేను మాత్రం వెనక్కి తిరగను. కింగ్ ఆర్థర్‌కి మాట ఇచ్చాను మీ సహోదరిని రక్షిస్తానని" అని జవాబు చెప్పాడు, ప్రశాంతంగా బోమెయిన్స్.

"నువ్వా! రక్షిస్తావా!" అంటూ వెక్కిరించింది లేడీ లిన్నెట్; కాని బోమెయిన్స్ నిదానంగా సమాధానాలు ఇస్తూ వచ్చాడు.

కొంతసేపు తర్వాత, ఒక తోపు దగ్గరగా ఉన్న ఒక పెద్ద చెట్టు కనిపించింది. ఆ చెట్టుకి ఒక నల్లని ధ్వజం, నల్లని డాలు తగిలించి ఉన్నాయి. పక్కనే నల్లని గుర్రం మీద, నల్లని కవచం వేసుకుని కూర్చున్న నైట్ ఒకడు కనిపించాడు విచిత్రం ఏమిటంటే చెట్లన్నీ కూడా నల్లగా ఉన్నాయి చూడటానికి!

"పారిపో!" అన్నది బోమెయిన్స్‌తో లేడీ లిన్నెట్. "ఇతనే బ్లాక్ నైట్ అంటే!"

"మీ సలహాకి కృతజ్ఞుడిని," అన్నాడు బోమెయిన్స్. కాని, వెనక్కి మాత్రం తగ్గలేదు.

"లేడి లిన్నెట్, మీ రక్షకుడు వాడేనా? కింగ్ ఆర్థర్ సభనుంచా తీసుకువచ్చారు?" అని కేక వేశాడు నల్ల నైట్.

"అంత ప్రమాదం లేదు!" అన్నది లిన్నెట్. "వీడెవరో వంటవాడు.

# వంటగది వీరుడు

వద్దంటే వెంటవస్తున్నాడు. నైట్ గారూ, వీలయితే నన్ను వీడి బారి నుంచి తప్పించండి!"

"అలాగా," అన్నాడు బ్లాక్ నైట్. "గుర్రంమీదనుంచి పడగొట్టి పంపుతాను. గుర్రం మాత్రం నాది!"

బోమెయిన్స్ యుద్ధానికి సిద్ధం అయ్యాడు. ఇద్దరూ కలియబడ్డారు. చివరికి నల్ల నైట్‌కే పెద్ద గాయం తగిలి చనిపోయాడు.

అప్పటికీ లిన్నెట్ బోమెయిన్స్‌ని మెచ్చుకోలేదు. 'దొంగతనంగా గెలిచా'వంటూ ముందుకి సాగిపోయింది. బోమెయిన్స్ నల్ల కవచం మాత్రం తొడుక్కుని, సర్ కే డాలు, ఈటె పుచ్చుకుని ఆమె వెంటనే పోబోయాడు. సర్ లాంసెలాట్ దూరం నుంచి ఇదంతా గమనిస్తూనే ఉన్నాడు. బోమెయిన్స్‌ని సమీపించి ఇలా అన్నాడు: "నిన్ను నైట్‌గా చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాను. కాని నీ పేరేమిటో చెప్పాలి - నేనుమాత్రం ఇతరులకి చెప్పను."

"అయ్యా!" అన్నాడు బోమెయిన్స్ మోకరిల్లి, "నా పేరు గారెత్. నన్ను 'గారెత్ ఆఫ్ ఆర్క్నీ' అంటారు. లాట్ రాజుగారి ఆఖరి కొడుకుని. మా అమ్మ మార్గవిస్ రాణి కింగ్ ఆర్థర్‌కి తోబుట్టువు. సర్ గవెయిన్, గాహెరిస్, అగ్రవెయిన్‌లు మా అన్నలు, కాని పదేళ్లుగా నన్ను చూడలేదు కాబట్టి నన్ను గుర్తుపట్టలేదు."


"చాలా సంతోషం!" అన్నాడు లాంసెలాట్. "ఇదుగో నైట్‌ని చేసేస్తున్నాను. నువ్వు తిరిగి వచ్చేసరికి రౌండ్ టేబిల్ వద్ద కుర్చీ ఒకటి వెయిస్తాను. అందరిలోనూ మంచి వాడివీ శూరుడివీ కూడాను!"

అని లాంసెలాట్ కామెలాట్‌కి తిరిగి వెళ్ళిపోయాడు. బోమెయిన్స్- ఇంక అతన్ని సర్ గారెత్ అని కూడా అనవచ్చు- నల్లగుర్రం ఎక్కి లిన్నెట్ వెంట స్వారీ చేసుకుంటూ ముందుకి సాగిపోయాడు.

ఇతన్ని చూడగానే ఆమెకి మరీ కోపం వచ్చింది.

"వెనక్కిపో, వంటవాడా!" అని అరిచింది. "నీ వంటగది కంపు భరించ

45 వ పేజీ చూడండి



## వంటగది వీరుడు

17— వ పేజీ తరువాయి

లేకుండా ఉన్నాను ఇప్పటికయినా పారిపోయావా సరే, లేదా నీ పని పట్టించే నైట్ ఒకడు ఎదురయేట్లు న్నాడు!"

ఆపైన త్వరలోనే ఆకుపచ్చ కవచం, డాలు, ఈటె ఉన్న నైట్ ఎదురయ్యాడు.

"అమ్మాయిగారూ, మా తమ్ముడితో వస్తున్నారేమిటి?" అని అడిగాడు.

"అయ్యో, తమ్ముడు కాదు. అతన్ని దొంగతనంగా చంపిన ఒక వంటగది పనిమనిషి!" అన్నది లిన్నెట్.


"దుర్మార్గుడా! అని కేక వేశాడు పచ్చ నైట్. "నిన్ను హతమారుస్తాను."

"కవచం లేకుండానే మీ తమ్ముడిని చంపాను. నీతో పోట్లాడడమంటే భయం వేస్తోం దనుకున్నావా?" అన్నాడు గారెత్.


ఇద్దరూ కలియబడ్డారు. ఈటెలు తునకలయి పోయాయి. కత్తి యుద్ధం చేశారు. కొంత సేపు తర్వాత పచ్చ నైట్ గుర్రం మీదనుంచి దిగవలసి వచ్చింది. గారెత్ కూడా కిందకు దూకాడు.

"పచ్చ నైట్ గారూ! ఇంకా ఈ వంటవాడిని బతకనిస్తారేమిటి?" అని అడిగింది.


పచ్చ నైట్ కోపం పట్టలేక కత్తితో ఒక్క వేటు వేశాడు. దాని ధాటికి గారెత్ డాలు రెండు చెక్కలయింది. కాని గారెత్ చేతికి మిగిలిన డాలు ముక్క విసిరి పారవేసి, కత్తి రెండు చేతులతోనూ పట్టుకుని బలంగా పచ్చ నైట్ నెత్తిమీద కొట్టాడు. అతనికి తల దిమ్మెక్కి కింద పడిపోయి రక్షించమని వేడుకున్నాడు. (ఇంకా ఉంది)




పరిమళ జవాజి మరియు జాస్మిన్ అగరు బత్తీలుకూడ ఆహ్లాదము కలిగింపగలవు.



# వంటగది వీరుడు



(గత సంచిక తరువాయి)

"నీ వేడికోలు వృథా అవకుండా ఉండాలంటే ఈవిడ నన్ను అర్థించాలి," అన్నాడు గారెత్.

"ఎన్నటికీ ఆ పని చెయ్యను. ఒక పని వాడిని అర్థించటమా!" అన్నది లిన్నెట్.

"అయితే అతను చావాలిసిందే" అన్నాడు గారెత్.

"రక్షించండి!" అని వేడుకున్నాడు పచ్చ నైట్ "నా తమ్ముడిని చంపారన్న సంగతి కూడా మరిచిపోయి, నా ఏభయిమంది అనుచరులతో పాటు, నీ క్రింద పని చేస్తాను."

"లాభం లేదు. ఆమె అడిగితేనే నీ ప్రాణం దక్కుతుంది," అన్నాడు గారెత్

"ఛీ! పాడు మనిషీ! అతన్ని చంపకు!" అని కేక వేసింది లిన్నెట్

"మీ ఆజ్ఞ శిరసావహిస్తాను. పచ్చ నైట్ గారూ, మీ ఏభయిమంది అనుచరులతోనూ కామెలాట్ కి వెళ్ళి ఆర్థర్ రాజుకి లొంగిపోండి. వంటగది నైట్ మిమ్మల్ని పంపించాడనండి."

ఆ సాయంత్రం పచ్చ నైట్ గారెత్ కీ, లిన్నెట్ కీ తన భవంతిలో విందు చేశాడు. ఆమె తప్ప మిగిలిన వారందరూ అతన్ని అమితంగా గౌరవించారు.

"ఇతన్ని ఈవిధంగా మర్యాద చెయ్యటం తప్పు!" అని అరిచింది ఒకసారి.

"ఈమాత్రం మర్యాద చెయ్యక పోతేనే తప్పు," అన్నాడు పచ్చ నైట్.

మర్నాడు పొద్దున అడవిలో నుంచి వెడుతూ ఉండగా సర్ గారెత్ అన్నాడు: "లేడీ లిన్నెట్, మీరు నన్నిలా తిట్టడం భావ్యం కాదనుకుంటున్నాను. ఇంతవరకూ నన్ను ఓడిస్తారన్న వారందనీ గెలిచాను మీ రేమన్నా సరే, ఈ కార్యం సాధించేవరకూ మీ వెంటనే వస్తాను."

"ఇప్పుడు నిజంగా నిన్ను మించిన వాడిని కలుస్తావులే! నీలం నైట్ భవనం దగ్గరికి వస్తున్నాము. సర్ లాంసెలాట్, సర్ గవెయిన్, సర్ బొర్స్, లేక కింగ్ ఆర్థర్ కాని అతన్ని జయించలేరు వాళ్ళయినా మా అక్కయ్యని నిర్బంధించిన రెడ్ నైట్ ని ఓడించగలరా అని నా అనుమానం. అతనికి మంత్ర శక్తి ఉందని నా నమ్మకం."

"ఎంత గొప్పవారిని జయిస్తే అంత గొప్ప!" అన్నాడు సర్ గారెత్.

అడవిని వదిలి నీలం పువ్వుల మొక్కలు పరచినట్లున్న మైదానం మీదకి వచ్చారు దానిమీద అక్కడక్కడ నీలం రంగు గుడారాలున్నాయి; నీలం దుస్తులు వేసుకున్న నైట్ లూ, వారి స్త్రీలూ అటూ యిటూ తిరుగుతున్నారు. మైదానం మధ్య ఒక పెద్ద చెట్టు ఒకటి ఉంది దాని కొమ్మలమీద ఎన్నో డాలులు వేళ్లాడుతున్నాయి. ఇవన్నీ నీలం నైట్ చంపిన వీరులవి. వీటన్నిటి కన్నా కింద ఒక పెద్ద నీలపు డాలు తగిలించి ఉంది. దాని మధ్యనే నేలకు గుచ్చిన నీలం రంగు వేసిన ఈటె చెట్టుకి కట్టి ఉన్న బూడిద రంగు గుర్రం కనిపించాయి.

"వారిపో! నీలం నైట్, అతని వందమంది అనుచరులూ అదుగో!" అన్నది లేడీ లిన్నెట్.

"అయితే పోట్లాడి తీరుతాను!" అన్నాడు గారెత్. "ఒక్కొక్కరుగా వస్తే కొందరినైనా గెలుస్తానేమో!"


"మీ రెవరో తెలీదు కదా!" అంది హఠాత్తుగా తన ధోరణి మారుస్తూ "మీది నిజంగా గొప్ప వంశం అయి ఉండాలి—ఒక స్త్రీ ఇంత అవమానపరిస్తే కూడా సౌమ్యంగా జవాబిస్తూ నా వెంటనే వస్తున్నారే!"

"లేడీ లిన్నెట్," అన్నాడు గారెత్ గంభీరంగా. "ఒక స్త్రీ ఎత్తిపొడుపులకే తట్టుకోలేని నైట్ ఏమి చెయ్యగలడు? మీ మాటలు నన్ను బాధపెట్టిన మాట నిజమే—కాని ఆ కోపంలోనే శత్రువులని మరింత తీవ్రంగా ఎదిరించగలుగుతున్నాను నా జన్మరహస్యం విషయం అంటారా, మర్యాదగా నా ధర్మం నేను నెరవేరుస్తాను. అంతకన్నా చెప్పలేను."


"బోమెయిన్స్ గారూ," అని వెక్కి వెక్కి ఏడిచింది లిన్నెట్, "నన్ను క్షమించండి! అదలా ఉంచి

# మెక్లీన్స్
# పళ్లను అతితెల్లగాజేయును అని ఋజువు చూచుకోండి


**1 దానిని తరమండి** జిగటగా అంటుచున్న పొర తగులుచున్నదా? సహజ తెలుపును అది దాచివేయుచున్నది. ఇప్పుడు బ్రష్‌తో తోమండి. మెక్లీన్స్ ఆ పొరను ఎట్లు పూర్తిగా తొలిగించివేయుచున్నదో చూడండి.



**2 దానిని రుచి చూడండి** మీరు సరిగ్గా చవిచూచునట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి, మెక్లీన్స్‌లోవున్న మూడు చురుకైన పదార్థములు పనిచేయుచున్న వనుటకు విదర్శనం...మీ పళ్లను శుభ్రపరచుచున్నవి. కాపాడుచున్నవి. తెల్లగా జేయుచున్నవి.



**3 దానిని చూడండి** మీ చిరునవ్వుల తెలుపును చూచుటలో మీ కళ్లే మిరిమిట్లు గొలుపును! మెక్లీన్స్ టూత్ పేస్టు మీ పళ్లను ఇంతకు ముందుకంటె ఎక్కువ అతి తెల్లగా జేయును. దీనిని మీరే ఋజువు చూచుకోండి!




మెక్లీన్స్—అతి తెల్లని పళ్లకోసం

MTP/1/P/1/63-TL


## వంటగది వీరుడు

ఇప్పటికయినా వెనక్కి తిరిగిపొండి. ఏ అపాయాలు వస్తాయో!"

"సంతోషంతో క్షమిస్తున్నాను" అన్నాడు గారెత్. "కాని వెనక్కి పోవటం అంటూ ఉండదు!"

ఆక్షణంలో నీలం నైట్ గారెత్‌ని చూసి గుర్రం మీదకి ఎగిరి కూర్చుని, "ఓయీ నల్ల కవచం నైట్! గుర్రం దిగి నా పాదం ముద్దు పెట్టుకున్నావా సరే సరి! లేదా, నిన్ను నిర్దాక్షిణ్యంగా చంపేస్తాను."

"నువ్వే నా ముందు మోకరిల్లు. ఇంతమంది నైట్‌లను చంపిన నిన్ను క్షమించటం అంటే తేలిక కాదు!"

నీలం నైట్ గుర్రం మీద అతి వేగంగా గారెత్ మీద వచ్చిపడ్డాడు. ఇద్దరూ కలుసుకున్నారు. ఆదెబ్బకి ఈటెలు రెండూ విరిగి తునకలయ్యాయి. గుర్రాలు నేలమీద దొర్లాయి. నైట్‌లు ఇద్దరూ ఖడ్గాలతో కలియబడ్డారు. వాటి దెబ్బలకి రవ్వలు వచ్చాయి. చివరికి గారెత్ వేటుకి నీలం నైట్ శిరోరక్ష ఊడి, అతను పడిపోయాడు. గారెత్ అతన్ని చంపబోతున్నట్లు కత్తి ఎత్తాడు.

లేడీ లినెట్ అతన్ని వదిలెయ్యమని వేడుకుంది. నీలం నైట్ ప్రాణం దక్కింది. అతను గారెత్‌కి లొంగిపోయినట్లు అంగీకరించాడు

"నీవంటి సాహసికుడిని చంపటం కూడా సరి కాదు," అన్నాడు గారెత్ "కింగ్ ఆర్థర్ సభకి వెళ్ళి నీ వందమంది అనుచరులతో లొంగిపో! వంటగది నైట్ పంపించాడని చెప్పు."

ఆరాత్రికి అందరూ నీలం నైట్ ఆతిథ్యం స్వీకరించారు. మరునాటి దినం ఉదయం వీరు బయలుదేరుతూ ఉండగా అతను లేడీ లినెట్‌తో

అడిగాడు, "లేడీ లిన్నెట్, ఈమెన్ని ఎక్కడికి తీసుకువెళుతున్నారు?" అని.

"నీలం నైట్‌గారూ, 'కాసిల్ డేంజరస్'లో మా అక్కయ్య బందీగా ఉంది. అక్కడికి పోతున్నాము."

'అంటే మీరు ఎర్ర నైట్‌నే ఎదిరిస్తారన్నమాట! ప్రపంచంలో కెల్లా ప్రమాదకరమైన మనిషి దయాదాక్షిణ్యాలు లేనివాడు. ఏడుగురి బలం ఉందతనికి. మీ అక్కయ్య ఉన్న కోటని భేదించేవాడే కాని మార్గనా లెఫే రాణి (మంత్రకత్తె కూడా) వప్పుకోలేదు. ఎవరయినా పెద్ద నైట్‌లు లేడీ లియోనెస్‌ని రక్షిద్దామని వస్తే చంపేద్దామని కాచుకుని ఉన్నాడు. సర్ గారెత్‌ని వదిలిపెట్టడేమోఅనిభయపడుతున్నాను.'

"భగవంతుడు ఎలా నిర్ణయిస్తే అలా జరుగుతుంది" అన్నాడు సర్ గారెత్. "నేనే అతన్ని చంపాలని రాసి ఉందేమో!"

నీలం నైట్ వద్ద సెలవు పుచ్చుకుని ఒక దట్టమైన అడవిని ప్రవేశించారు. కొంతసేపటికి అడవిని వదలి ఒక బయలు మీదకి వచ్చారు. దాని మీదంతా ఎర్రని పూలచెట్లు, మధ్య ఎర్ర రాతితో కట్టిన కోట; కోట చుట్టూ ఎర్ర గుడారాలు! ఇద్దరూ ముందుకి సాగిపోయారు. కొంత దూరం వచ్చిన తర్వాత ఎర్రనిచెట్టు ఒకటి ఎదురయింది. దాని ఎర్ర పువ్వుల మధ్య ఎన్నో మృత కళేబరాలు వేళ్ళాడుతున్నాయి. ఇవన్నీ కవచాలతో ఉన్న నైట్‌లవే.

"వీరంతా లేడీ లియోనెస్‌ని రక్షించటానికి వచ్చిన వారి దేహాలు. ఎంత నిర్దాక్షిణ్యంగా చంపేశాడో ఎర్ర-నైట్ వీరందరినీ!" అన్నది లిన్నెట్.

"వాడితో యుద్ధం చేసే సమయం వచ్చింది!" అన్నాడు గారెత్ క్రోధంతో. చెట్టుకి తగిలించి ఉన్న ఒక దంతపు బాకా తీసి ఊదబోయాడు.

"ఆగండి!" అంది లిన్నెట్. "ఎర్ర నైట్ బలం మధ్యాహ్నం వరకూ పెరిగి క్షీణిస్తుందిట. అంత వరకూ ఉండండి!"

'అతని బలం తగ్గిన తరువాత పోట్లాడటం నాకు పరువు తక్కువ." అంటూ గారెత్ కోటగోడలు సైతం దద్దరిల్లేట్లు ఆ బాకా ఊదాడు. కోటలో వారందరూ కిటికీలలో నుంచి తొంగిచూశారు, ఎవరా బాకా ఊదేది అని.

"నాన్నా! నాన్నా! నువ్వు పది మందికి సహాయపడమని చెప్పావు. ఇవ్వాళ నేనలా చేశాను. ఓ ముసలమ్మను రోడ్డు అవతలకి తీసుకెళ్ళబోయాను, కాని ఆ ముసలమ్మ కారు క్రిందపడి దెబ్బలు తిన్నది" అని మొత్తుకున్నాడు. అమ్మా నాన్నా మాట వినే సుపుత్రుడొకడు.

రంగారావు (రేగడపల్లి)

'సర్ గారెత్, అదిగో లేడీ లియోనెస్ కిటికీదగ్గర నుంచుని ఉంది.'

గారెత్ ఆ స్త్రీవైపు తిరిగి వినయంగా ఒకసారి తలవంచాడు.

ఇంతలో ఎర్రకవచం తొడుక్కుని ఎర్రగుర్రం ఎక్కి-వస్తున్న ఎర్రనైట్ కోపంగా అరిచాడు: "ఆవిడ వంక చూడక-ఆవిడ నాది! నన్ను చూడు! నువ్వుచూసే ఆఖరి మనిషిని నేనే!"

ఈటెలు ఎక్కుపెట్టి కలియబడ్డారు ఇద్దరూ. ఆ అఘాతానికి రెండు గుర్రాలూ చనిపోయాయి. ఇద్దరూ స్పృహతప్పిపడి పోయారు.

"మెడలువిరిగి చనిపోయారేమిటి! ఈ కొత్తనైట్ ఎవరో ఘనుడిలాగే ఉన్నాడు. అసలు ఎర్ర నైట్‌ని గుర్రం మీదనుంచి పడగొట్టినవాళ్ళే ఇంతకు ముందు లేరు!" అనుకున్నారు ప్రేక్షకులు.

కాని ఇద్దరు నైట్‌లూ కోలుకుని కత్తులుతీసి యుద్ధం ప్రారంభించారు. మిట్టమధ్యాహ్నం వరకూ నిర్విరామంగా పోరాడారు. సరిగ్గా పన్నెండు గంటలకి ఎర్రనైట్ గారెత్ చేతిలోనుంచి కత్తిపడగొట్టేసి చంపేద్దామని మీదికి ఉరికాడు. అయినా సర్ గారెత్ ఉత్తచేతులతోనే అతన్ని ఎదుర్కొని, కిందపడేసి కత్తి లాక్కుని తల కొట్టెయ్యటానికి ఉద్యుక్తుడయ్యాడు.

"అయ్యా! కరుణించండి!" అని అరిచాడు ఎర్ర నైట్. "నేను మీ బానిసను!"

"నిన్ను ఊరికే వదిలిపెట్ట కూడదు. ఇందరు నైట్‌లను ఉరితీశావే! క్రూరమయిన అవమానం కదా అది!" అన్నాడు గారెత్.

"సర్ నైట్‌గారూ! ఇదంతా ఒక స్త్రీకోసం చేశాను. తన దుర్గం ఆమె నిర్మించినదే. తన అన్నదమ్ములు కొందరు కింగ్ ఆర్థర్ నైట్‌లతో పోరాడి చనిపోయారట. అందుకనే రౌండ్ టేబిల్ నైట్‌లలో పదిమందిని చంపితే నన్ను వరిస్తానన్నది. వారందరినీ ఆ ఎర్ర చెట్టుకి వేళ్ళాడదియ్యమంది!"

లేడీ లిన్నెట్ కూడా వచ్చి ఎర్ర నైట్‌ని వదిలివెయ్యమని కోరింది.

"ఇదంతా మార్గనాలెఫే చేసిన పని ఈ నైట్‌గారు మంచివాడే సర్ అయిరన్ సైడ్ ఎప్పటికయినా రౌండ్ టేబిల్ వద్ద కూర్చోవలసినవాడు!" అన్నది.

"సర్ అయిరన్ సైడ్ మీరు లేవచ్చు. మీ ప్రాణాలు మీకు దక్కాయి. వెళ్ళి కింగ్ ఆర్థర్

లొంగిపోండి వంటగది నైట్ పంపా డనండి."

సర్ గారెత్ - పది రోజులపాటు సర్ అయిరన్ సైడ్ అతిథిగా అక్కడే ఉండిపోయాడు గాయాలన్నీ నయమైపోయిన తర్వాత కాసల్ డేంజరస్‌కి బయలుదేరాడు కాని కోట ద్వారం సమీపించగానే తలుపువేసేశారు అక్కడివాళ్ళు. ఇదేమిటో అర్థం కాలేదు గారెత్‌కి. ఇంతలో లోపలనుంచి లేడీ లియోనెస్ అరిచింది:

"బోమెయిన్స్, వెళ్ళిపో! వంటగది నైట్‌వి! నువ్వు మంచి వంశం వాడివైతేనే నిన్ను వరించగలను!"

దానితో గారెత్ వళ్ళు మండి మాట్లాడకుండా గుర్రం వెనక్కి తిప్పి వెళ్ళిపోయాడు. అతని వెంట మరిగుజ్జు కూడా వెళ్ళాడు.

లేడీ లిన్నెట్ తన అక్కని చివాట్లు వేసింది.

"నిన్ను రక్షించిన నైట్‌కి కృతజ్ఞత చూపే విధం ఇదేనా? నువ్వనుకున్నట్లతను మామూలు వంశం వాడు కాదు!" అన్నది.

లేడీ లియోనెస్ తన అన్నగారయిన సర్ గ్రింగామర్‌ని పిలిచి, "బోమెయిన్స్‌ని అనుసరించి అతను నిద్ర పోతున్నప్పుడు అతని వెంటనున్న మరిగుజ్జును తీసుకువచ్చెయ్. వాడికి తన యజమాని పేరు తెలీకుండ ఉండి ఉండదు," అన్నది.

తన చెల్లెలు చెప్పినట్లే ఆరాత్రి మరిగుజ్జుని ఎత్తుకు వచ్చేశాడు. మరిగుజ్జు కేకలు విన్న గారెత్ లేచి వారిని వెంబడించాడు. చివరికి కాసల్ డేంజరస్ చేరుకున్నాడు. "నా పనివాడిని నాకు తిరిగి ఇచ్చెయ్యకపోతే ఊరుకోను!" అంటూ వచ్చాడు అప్పటికే గారెత్ ఎవరో అందరికీ తెలిసిపోయింది.

లేడీ లియోనెస్ అతనికి స్వాగతం ఇచ్చింది.

"సర్ గారెత్ మీకు సుస్వాగతం-నన్ను రక్షించారు, నా ప్రేమను చూరగొన్నారు," అన్నది.

"లేడీ లియోనెస్," అని సమాధానం ఇచ్చాడు సర్ గారెత్ "ఇంతకుముందు లేని ఈ మంచి మాటలన్నీ ఎక్కడనుంచివచ్చాయి మీ అతిథిగా కావలిస్తే వస్తాను కాని మీరంటే నాకు ప్రేమలేదు!"


ఆవిడకి చాలా కోపం వచ్చింది కాని బయటకి తెలియనివ్వకుండా అతనికి అన్నిమర్యాదలూ చేసింది.

ఆరాత్రి అతను నిద్రపోతూ ఉంటే ఒకపరిచారకుడికి కత్తి యిచ్చి చంపమని పంపించింది వాడు పొడవపోతూ ఉండగా గారెత్‌కి తెలివి వచ్చి పక్కకి తప్పుకున్నాడు. కత్తి తొడకి గుచ్చుకుంది, అంతే. గారెత్ అలాగే లేచి ఆ పరిచారకుడిని ముక్కలు ముక్కలుగా నరికేశాడు.

లేడీ లియోనెస్ పొద్దునే లేచి కామెలాట్‌కి వెళ్ళిపోయింది. అక్కడ కింగ్ ఆర్థర్‌ని కలుసుకుని గారెత్ తన్నెలా రక్షించిందీ చెప్పింది. గారెత్ పేర నైట్‌ల మధ్య యుద్ధాలు ఏర్పాటు చెయ్యమంది. గారెత్ ఈపాటికి ప్రమాదంగా గాయపడో, చనిపోయో ఉంటాడని ఆమె ఊహ.

గారెత్ గాయపడ్డాడని తెలిసిన లిన్నెట్ వెంటనే అతని గదికి వెళ్ళి తనకి తెలిసిన విద్యలన్నీ ఉపయోగించి నయం చేసింది. అతని కోసం కామెలాట్‌లో జరుగుతున్న యుద్ధాలకి వెళ్ళగలిగాడు. అక్కడ చాలా మందిని గెలిచాడు. పోటీలన్నీ ముగిసిన తర్వాత చేసిన విందులో సర్ గారెత్ లేడీ లిన్నెట్ వేలికి ఒక ఉంగరం తొడిగాడు. అతను నిజంగా ఎవరో అందరికీ తెలిసిపోయింది. త్వరలోనే గారెత్, లిన్నెట్‌ల వివాహం జరిగింది.

లేడీ లియోనెస్ తన ప్రవర్తనకు పశ్చాత్తాప పడింది. కొన్ని సంవత్సరాలకి ఆమెని గారెత్ అన్న సర్ గాహెరిస్ పెళ్ళిచేసుకున్నాడు. ★




కేవలం చిన్న (కారు) ప్రమాదమే!